తెలంగాణ TELANGANA MUCHATLU

TELTEL12273

అనునిత్యం ప్రజల పక్షం

ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 147 శుక్రవారం 28 - 06 - 2024 పేజిలు : 08 వెల : 5


# రాహుల్ ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ



- ఫిరాయింపులకు ఆద్యుడే కెసిఆర్
- 61మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను చేర్చుకున్నారు
- పార్లమెంటులో బిజెపికి ఓటేయించిన ఘనులు
- ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది
- జీవన్ రెడ్డి అంశంతో రాజకీయంగా లబ్ధి పొందాలని చూశారు
- మంత్రివర్గ విస్తరణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా మంచి విజయాలు సాధించానని చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ వినియోగించుకుంటుందని అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతికత కేసీఆర్‌కు లేదని, దానికి పునాది వేసింది కేసీఆరే అని అన్నారు. గతంలో 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆయన లాక్కున్నారు. ఆ విషయం ఆయనకు గుర్తులేదా? ఫిరాయింపులను ప్రోత్సహించి నందుకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి.. ముక్కు నేలకు రాయాలి. మా ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే కూలిపోతుందని కేటీఆర్,హరీశ్‌రావు అన్నారు. వారి మాటలకు అప్పట్లో భాజపా వంతపాడింది. ప్రభుత్వాన్ని కూలగొడతామని భారాస, భాజపా రంకెలేశాయి. ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్య్రమని అన్నారు. ఇప్పటికీ ఆయనకు కనువిప్పు కలగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో భారాస ఓటింగ్ 16శాతానికి తగ్గింది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను కేసీఆర్ గెలిపించారు. కంచుకోట గా చెప్పుకొనే మెదక్‌లో భారాస మూడో స్థానంలో నిలిచింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భాజపాకు అన్ని ఓట్లు పడ్డాయంటే అర్థమేంటని ప్రశ్నించారు. ఇన్నాళ్లూ ఎమ్మెల్యేలను దగ్గరకు రానివ్వని కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ తలుపులు తెరిచారు. రాష్ట్రావతరణ దినోత్సవాలకు కేసీఆర్‌ను ఆహ్వానించాం. అక్కడ మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆ పార్టీ నేతలు

2లో


# దేశాభివృద్ధి ప్రతి ఒక్కరికి లక్ష్యం కావాలి

- నీట్, నెట్ పేపర్ లీకేజీపై కొనసాగుతున్న దర్యాప్తు
- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం



న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు జూన్ 27 :దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆకాంక్షించారు..పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడులు, ఉపాధి కల్పనకు ప్రాధాన్య మిచ్చామని తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాల నాలుగోరోజు ఆమె పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడారు. గత పదేళ్లలో కేంద్రప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు.. రానున్న ఐదేళ్లలో ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆమె తన ప్రసంగంలో వివరించారు. మొదటగా ఆమె కొత్తగా గెలిచిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల విశ్వాసం గెలిచి లోక్‌సభకు ఎన్నికయ్యారన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రతి సభ్యుడు నెరవేరుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రథమకర్తవ్యంగా ఎంపీలు పనిచేయాలన్నారు. ప్రజల సుస్థిరతకు పట్టాంకట్టారని విశ్వమంతాదేశంలో జరిగిన ఎన్నికలను పరిశీలించిందన్నారు. తమ

2లో



## ఎయిమ్స్ నుంచి అద్వానీ డిశ్చార్

న్యూఢిల్లీ,జూన్27: తీవ్ర అనారోగ్యంతో ఎయిమ్స్‌లో చేరిన మాజీ ఉప ప్రధాని, భారతరత్న ఎల్ కె అద్వానీ ఆరోగ్యం నిలకడగా ఉంది. ఈ నేపథ్యంలో ఆయన్ని గురువారం ఎయిమ్స్ నుంచి వైద్యులు డిశార్జ్ చేశారు. ఆయన ఆరోగ్యంపై మూత్ర ,గుండె, వృద్ధాప్యంకు సంబంధించిన ప్రత్యేక వైద్య బృందం క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించి.. నివేదికలను పరిశీలించింది. అనంతరం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్య బృందం స్పష్టం చేసింది. దీంతో ఆయన్ని డిశార్చ్ చేసినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. 96 ఏళ్ల ఎల్ కె అద్వానీ బుధవారం రాత్రి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ని అల్ ఇండియా మెడికల్ సైన్సెన్స్ ఎయిమ్స్‌లో చేర్చిన సంగతి తెలిసిందే.

## రైతుబంధు ఎప్పుడిస్తారో చెప్పండి

జడ్పీ సమావేశంలో హరీష్ రావు డిమాండ్



సిద్దిపేట,జూన్27 :రైతు బందు డబ్బులు ఎప్పుడు వేస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. రైతుభరోసా విధివిధానాలు ఏమిటని అడిగారు. రైతుబంధు పంట అయ్యాక ఇస్తారా?.. పంట ముందు ఇస్తారా? అంటూ హరీష్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు. సిద్దిపేట జిల్లా

2లో

## నగరంలో పలు చోట్ల భారీ వర్షం

- అప్రమత్తం అయిన జిహెచ్ఎంసి సిబ్బంది
- రాగల రెండురోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : నగరంలోని పలు చోట్ల గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతినగర్, బోరబండ, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, మైత్రీవనం, అమీర్‌పేట, పంజాగుట్ట, రామంతాపూర్, ఉప్పల్, దిల్‌షుక్‌నగర్, ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు.

2లో



## రాజీకి వచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

- సిఎం రేవంత్‌తో ఉదయం చర్చలు
- కాంగ్రెస్ సీనియర్లకు ప్రధాన్యం తగ్గదని హామీ

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డి వివాదం సద్దుమణిగింది. సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి గురువారం ఉదయం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెళ్లారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి నివాసంలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరిగింది. ఈ భేటీకి మంత్రి శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను జీవన్ రెడ్డి కలిసారు. అధిష్టానం జోక్యంతో జీవన్ రెడ్డి తన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారు. సిఎం రేవంత్‌తో చర్చించిన తరవాత చల్లబడ్డారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్‌లు ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వీడడం ఖాయమన్న వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది. తనకు సమాచారం ఇవ్వకుండానే

2లో

## ప్రేమపేరుతో బాలికపై రెండేళ్లుగా అత్యాచారం

- నగ్నవీడియోలు తీసి కానిస్టేబుల్ బెదిరింపులు
- చివరకు ఫిర్యాదుతో బండారం బట్టబయలు..అరెస్ట్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ప్రేమ పేరుతో బాలికపై అత్యాచారం చేసిన కానిస్టేబుల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. హైదరాబాద్ శివారులో నివసించే బాలికను కానిస్టేబుల్ ప్రదీప్ ప్రేమ పేరుతో లోబర్చుకొని

2లో

# సంపాదకీయం

## నాడు ప్రకటిత ఎమర్జెన్సీ..నేడు అప్రకటిత ఎమర్జెన్సీ !

భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ నిస్సందేహంగా ఒక చీకటి అధ్యాయం. అయితే ఆనాటి రాజకీయ పరిస్థితులు నాడు ఇందిరాగాంధీని అలా ప్రేరేపించి వుంటాయి. అయినా దేశమంతా వ్యతిరేకించారు కనుక తప్పే. దాదాపు 40 ఏళ్ల క్రితం నాటి విషయాన్ని ఎంచుకుని ఇప్పుడు రాజకీయం చేయాలని చూడడమే సరికాదు. అలా అయితే అనేక విషయాలను ముందేసుకుని తిడుతూ కూర్చోవాలి. బ్రిటిషర్లు రావడమే తప్పు. అంతకుముందు మొగలులు పాలించడం కూడా తప్పే. మనదేశ సంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీయడం మరీ తప్పు. ఇవన్నీ కూడా మననం చేసుకుని మంచి చేయడం కోసం ముందుకు సాగాలి. గొంగట్లో కూర్చుని తింటూ..వెంట్రుకలు వస్తున్నాయని చెప్పడం సరికాదు. విపక్షంగా కాంగ్రెస్ బలంగా లోక్‌సభలో అడుగు పెట్టడంతో మోడీకి చెమటలు పడుతున్నాయా అన్న సందేహం కలుగుతుంది. గిల్లి కజ్జాలుపెట్టుకోవాలన్న మనస్తత్వంతోనే దీని గురించి పదేపదే ప్రస్తావిస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే కుట్రలు చేస్తున్నారని భావించాలి. మోడీ, స్పీకర్ ఓం బిర్లా, చివరకు రాష్ట్రపతి ప్రసంగంలోనూ ఇప్పుడు ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించడం అసవరమా అన్న అనుమానం వస్తోంది. జూన్ 25న ఇందిరా గాంధీ హయాంలో ఎమర్జెన్సీ ప్రకటన వెలువడిన రోజు... మొన్నటి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం రోజయిన జూన్ 24వ తేదీన..ప్రధాని మోడీ ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించారు. లోక్‌సభలో స్పీకర్ ఓంబిర్లా 26వ తేదీన ప్రస్తావన చేశారు. ఇప్పుడీ అంశం అవసరమా అన్నదే ముఖ్యం. నిజానికి ఎమర్జెన్సీ లేకుండానే రైతులు ఢిల్లీ వీధుల్లో తిరగకుండా చేశారు. వారు ఆందోళన విరమించేలా చయడంలో మోడీ ప్రభుత్వం విఫలం అయ్యింది. కనీసం వారితో చర్చించడానికి కూడా మోడీ ముందుకు రాలేదు. అనధికారికంగా వందమందిక పైగానే మరణించారు. ఇంతకన్నా దారుణం ఉంటుందా....కరోనాతో వేలాదిమంది మరణిస్తే లెక్కలు దాచేయడం ఎక్కడి ప్రజాస్వామ్యం. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విషయాలు ఉన్నాయి. దాదాపు అర్ధ శతాబ్దం క్రితం, 1975 జూన్ 25న భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అధికారికంగా ఎమర్జెన్సీని ప్రకటించారు. అందుకు కారణం అలహాబాద్ హైకోర్టు తీర్పు. దీని ప్రకారం 1971లో ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదు. అధికార భీతితో ప్రభుత్వం హడావుడిగా రాజ్యాంగంలోని 352వ అధికరణను వర్తింపజేసి అత్యవసర పరిస్థితిని విధించింది. ఇది 1977 మార్చి 21 వరకు కొనసాగింది. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చీకటి కాలం.త్యవసర పరిస్థితి ప్రకటించిన వెంటనే పత్రికా స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ప్రభుత్వ నియంత్రణలో ఉన్న వార్తాపత్రికలు, ఆకాశవాణి, దూరదర్శన్ మాత్రం ప్రభుత్వ వైభవాన్ని ప్రసారం చేస్తూనే ఉన్నాయి. వార్తాపత్రికలు, మ్యాగజైన్ల నుండి తమకు అభ్యంతరకరమైన విషయాలను తొలగించేం దుకు బ్యూరో ఆఫ్ ప్రెస్ సెన్సార్‌షిప్ పని చేసింది. అయినప్పటికీ, కొన్ని వార్తాపత్రికలు, అనేక మంది జర్నలిస్టులు ప్రధానంగా నిజాన్ని పేర్కొనేందుకు ప్రయత్నించారు. ఫలితంగా ఎందరో ఎడిటర్లు, జర్నలిస్టులు అరెస్ట్ కావాల్సి వచ్చింది. పార్లమెంటరీ వ్యవస్థను నిర్లక్ష్యం చేశారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలపై దాడులు, దేశవ్యాప్తంగా మూకుమ్మడి అరెస్టులు జరిగాయి. సమావేశాలు, ప్రదర్శనలు, ఊరేగింపులు, సమావేశాలు నిషేధించబడ్డాయి. జ్యోతిబసు, జయప్రకాష్ నారాయణ్, మొరార్జీ దేశాయో, అద్వానీ, జార్జి ఫెర్నాండెజ్ సహా దేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులు జైళ్ల పాలయ్యారు. మీసా తదితర చట్టాల కింద వేలాది మంది రాజకీయ కార్యకర్తలు, నాయకులను అరెస్టు చేశారు. అంతేగాక, సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులు కూడా ప్రమాదంలో పడ్డాయి. భావ ప్రకటనా స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు, పౌరహక్కులు హరించబడ్డాయి. సాంస్కృతిక ప్రపంచంలో ఆంక్షలు, అరెస్టులు కూడా జరిగాయి. నాటక ప్రదర్శనల నిషేధం, సినిమా ప్రదర్శనల నిలిపివేత జరిగాయి. కానీ ఎమర్జెన్సీ లేకుండానే ఇప్పుడు ఆనాడు ఇందిర అమలు చేసిన అన్ని విధానాలు అమలవుతున్నాయి. ఇడి, ఐటి,ఐబిలను ఉపయోగించి విపక్ష నేతలను, సిఎంలను అరెస్ట్ చేసి జైళ్లలో వేసేస్తున్నారు. ధర్నాలు లేవు. పార్లమెంటులో మాట్లాడే హక్కులు లేకుండా చేశారు. మూకుమ్మడిగా సభ్యులను సభనుంచి పంపించేశారు. నరేంద్ర మోడీ హయాంలో అన్నిటినీ పీఎంఓ కార్యాలయం కేంద్రంగా మారింది. మోడీ ఎప్పుడూ ప్రజాస్వామ్య బాటలో నడవలేదు. విలేకరుల సమావేశంలో జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఎన్నడూ సమాధానం ఇవ్వరు. మీడియా సమావేశాలకు దూరంగా ఉంటారు. పార్లమెంటులో విపక్షాల చర్చను ఆయన వినరు. ఎవరి మాట వినకుండా, పార్లమెంట్‌లో చర్చ లేకుండానే డీమోనిటైజేషన్ చేశారు. కోవిడ్ కాలంలో అహేతుక, అశాస్త్రీయ చర్యలను చేపట్టారు. పి.ఎం కేర్స్ ఫండ్‌ను ప్రైవేట్ ఫండ్‌గా మార్చారు. ఎటువంటి చర్చ లేకుండా ఎలక్టోరల్ బాండ్లని ప్రవేశపెట్టారు. క్రమంగా రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు తగ్గతున్నాయి. వారికి విలువ లేకుండా చేస్తున్నారు. పార్లమెంటులో చర్చకు అవకాశం రావడం లేదు.

## ప్రేమపేరుతో బాలికపై రెండేళ్లుగా అత్యాచారం

అత్యాచారం చేశాడు. వీడియోలు తీసి బెదిరిస్తూ.. నాలుగేళ్లుగా బాలికపై అఘాయిత్యానికి పాల్పడుతున్నాడు. గతేడాది వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోన్న ప్రదీప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని.. రిమాండ్‌కి తరలించారు. అయితే మైనర్ అమ్మాయిలను బెదిరించి వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. వారిని వాడుకుంటున్నట్లుగా బాధితులు వాపోయారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి అమ్మాయిల ఫోన్లకు పంపిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లుగా గుర్తించారు. తనతో పడుకోకపోతే ఆ ఫోటోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తానంటూ కానిస్టేబుల్ పలువురిని బెదిరిస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మైనర్ బాలికతో గత రెండు సంవత్సరాల నుండి ఎఫైర్ ఉందని.. అయితే, ఆమె గర్భం దాల్చకుండా కీచకుడు పసరు పోసినట్లుగా గుర్తించారు. పైగా బాలిక నగ్న వీడియోలు తీసి బాలిక ఫోన్ కు కానిస్టేబుల్ పంపాడు. తాను పిలిచినపుడు తనతో గడపాలని బెదిరించడమే కాకుండా.. విడియోలు బయట పెడతానంటూ వేధించాడు. చేసేది ఏమి లేక ఆ బాలిక ఆ కానిస్టేబుల్‌కు లొంగి పోయింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా నిందితుడు ప్రదీప్ పని చేస్తున్నాడు. 2020 బ్యాచ్ కు చెందిన ప్రదీప్.. రాజేంద్రనగర్, కొంపల్లి, కూకట్ పల్లిలో పని చేశాడు. అతను పని చేసిన ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఇదే వ్యవహారం నడిపాడు. ప్రదీప్ వ్యవహారం బయటకు పొక్కడంతో పై అధికారులు సీరియస్ అయ్యారు. బుధవారం సైబరాబాద్ కమిషనర్ ను బాధితురాలి కుటుంబ సభ్యులు కలిసి ఈ విషయం చెప్పడంతో విషయం బయటికి వచ్చింది. తమను కూడా కానిస్టేబుల్ ప్రదీప్ బెదిరించినట్లుగా బాలిక కుటుంబ సభ్యులు తెలిపారు. షీ టీమ్ సహాయంతో రాజేంద్రనగర్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నగరంలో పలు చోట్ల భారీ వర్షం

వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో రాగల వారంరోజులు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు ఉపరితల గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం వరకు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో బలమైన ఉపరితలగాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం నుంచి శనివారం పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకెళ్తోందన్నారు. అభివృద్ధిలో తమ ప్రభుత్వం పరుగులు పెడుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. మౌలిక వసతలు కల్పలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని.. రైతలు?, మహిళలు, యువత సాధికరత దిశగా ప్రభుత్వం పయనిస్తోందన్నారు. సిఎఎ ప్రకారం శరణార్థులకు ప్రభుత్వం పౌరసత్వం మంజూరు చేయడం ప్రారంభించిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. దేశ ఖ్యాతిని దిగజార్చేలా ఎవరూ వ్యవహరించకూడదని అన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం మరో కీలక నిర్ణయం తీసుకోబోతున్నామన్నారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత ఆరోగ్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలతో దేశంలో ఎన్నో మార్పులు తీసుకురాగలిగామని చెప్పారు. జీఎస్టీ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యం, వ్యాపార కార్యకలాపాలు సులభతరమయ్యాయన్నారు. దేశ ప్రజలు సుస్థిరతకు పట్టం కట్టారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సుస్థిరత, నిజాయతీని నమ్మారని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. పంటలకు మద్దతు ధరకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని.. ప్రజాక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నామని.. రైతుల సంక్షేమం కోసం అతి పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో అడవుల విస్తరణ ఉంటుందన్నారు. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.

## రాజీకి వచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారని తీవ్ర మనస్తాపం చెందిన జీవన్‌రెడ్డి ఎట్టకేలకు మెట్టు దిగారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్నవాళ్ల అభిప్రాయాల ఆధారంగానే చేరికలు, ఇతర విషయాలలో ముందుకెళతామని అధిష్ఠానం హామీ ఇవ్వడంతో ఆయన శాంతించారు. రంగంలోకి దిగిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పరిస్థితిని చక్కబెట్టారు. మూడ్రోజులుగా అసంతృప్తితో రగిలిపోతూ పార్టీని వీడేందుకు సిద్ధపడిన జీవన్‌రెడ్డికి పార్టీ అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. కేసీ వేణుగోపాల్ ఫోన్ చేసి ఢిల్లీ రావాలని కోరడంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి బుధవారం సాయంత్రం జీవన్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. తెలంగాణ భవన్‌లోని శబరి బ్లాక్‌లో జీవన్‌రెడ్డితో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అరగంటపాటు చర్చలు జరిపారు. అయినా జీవన్‌రెడ్డి వెనక్కి తగ్గలేదు. తర్వాత ముగ్గురూ కలిసి కేసీ వేణు గోపాల్ ఇంటికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి వెళ్లినా తాను పార్టీని నమ్ముకుని ఉన్నానని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే సంజయ్ చేరికపై అసంతృప్తి వ్యక్తం చేశారని సమాచారం. జీవన్‌రెడ్డిని బుజ్జగించిన పెద్దలు.. పార్టీ అండగా ఉంటుందని, దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పు?ంజుకుంటున్న సమయంలో పార్టీని వీడవద్దని కోరినట్లు తెలిసింది. దీంతో చల్లబడిన జీవన్‌రెడ్డి సమ్మతించారు. భేటీ అనంతరం బయటికి వచ్చాక జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తనకు కాంగ్రెస్సే ముఖ్యమంటూ వెల్లడించారు. కార్యకర్తలను కాపాడుకోవడం ఏ పార్టీకైనా ముఖ్యమని అన్నారు. కార్యకర్తలఆత్మగౌరవాన్ని దృష్టిలోపెట్టుకుని,వారి ఆలోచనలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రె?సకు మెరుగైన ఫలితాలు వచ్చాయని, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ నియామకంపట్ల హర్షంవ్యక్తంచేశారు. రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీనేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, జాతి ఐక్యతను కాంగ్రెస్ కాపాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## రైతుబంధు ఎప్పుడిస్తారో చెప్పండి

కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి ఎమ్మెల్యేలు హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రెండవ స్థానంలో నిలిపినందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. నాలుగు నెలల మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు వెంటనే విడుదల చేయాలి. విద్యార్థులకు ఒక్క జత బట్టలు మాత్రమే ఇచ్చారు. రెండవ జత బట్టలు అన్ని జిల్లాలకు ఇచ్చినట్లు సిద్దిపేట జిల్లకు వెంటనే ఇవ్వాలి. మన ఊరు మన బడి మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి ఇవ్వాల్సిన బిల్లులుఇవ్వాలి. ఉపాధి హామీ పథకంలో సీసీ రోడ్ పోసిన కాంట్రాక్టర్‌లకు 7నెలల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏప్రిల్,మే, జూన్ మూడు నెలల ఆసరా పెన్షన్‌లు రాలేదు. సకాలంలో పెన్షన్ రాక వృద్దులు ఇబ్బంది పడుతున్నారు. కాళేశ్వరం కాలువలలో మట్టి పడి నీటి విడుదలలో ఇబ్బంది ఉంది కనుక వాటిని శుద్ధి చేయాలి. ఆరు నెలల్లో గ్రామపంచాయితీలకు రూపాయి రాలేదు. మహిళ ప్రాంగణం, వృద్ధాశ్రమం, వర్కింగ్ ఉమెన్ హాస్టల్ వాడుకలోకి తీసుకురావాలి. సఖి సెంటర్ సిబ్బందికి 7నెలలుగా వేతనాలు రాలేదు‘ అని హరీష్ రావు పేర్కొన్నారు.

## రాహుల్ ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ

ఆరోపిస్తున్నారు. విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కోరింది భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డే. విచారణ కమిషన్ కేసీఆర్‌కు లేఖ రాయగానే విచారణ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. రాష్టావతరణ వేడుకల్లో విపక్ష నేత మాట్లాడే సంప్రదాయం ఉందా?గతంలో మాకు కనీసం ఆహ్వానం కూడా లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేరికతో గందరగోళం నెలకొందని,ఇప్పుడు అంతా సర్దుకుందని.. పరిస్థితి చక్కబడిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఇంకా ఖరారు కాలేదని సీఎం తెలిపారు. విద్యాశాఖ తన పరిధిలోనే ఉందని, అన్ని పరీక్షలు సవ్యంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. శాఖలకు మంత్రులు లేరనడం సరికాదన్నారు. మంత్రులు నిరంతరం సమీక్షలు చేస్తున్నారని, జీవన్‌రెడ్డి వల్ల కాంగ్రెస్‌కు నష్టం జరగాలని.. గుంట నక్కలు ఎదురు చూస్తున్నాయని, ప్రత్యర్థుల ఆశలు నెరవేరలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీవన్‌రెడ్డి అలక అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని ప్రతిపక్షాలు చూశాయి. కాంగ్రెస్ పట్ల ఆయనకున్న నిబద్ధత వారికి అర్థం కాదు. సీనియర్ నేత అయిన ఆయన సేవలను పార్టీ వినియోగించుకుంటుంది. పీసీసీ అధ్యక్షుడి పదవీ కాలం మూడేళ్లు. కొత్త అధ్యక్షుడిని నియమించమని అధిష్ఠానానికి ఇదివరకే చెప్పాను. మంత్రివర్గ విస్తరణ గురించి ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. అన్ని శాఖలకు సమర్థమైన మంత్రులు ఉన్నారు. విద్యాశాఖ నా పరిధిలోనే ఉంది. ఇప్పటివరకు అన్ని పరీక్షలు సవ్యంగానే నిర్వహించా. నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. కేసీఆర్ ఒక్కరే ప్రమాణస్వీకారం చేసి మంత్రులను నియమించకపోయినా ఆనాడు మీడియా ప్రశ్నించలేదు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్టానికి రావాల్సిన నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం. రాష్టాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం. బడ్జెట్‌లో నిధుల కోసం కేంద్ర మంత్రులను కలుస్తున్నాం. త్వరలో ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రిని కలుస్తాం. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్టాభివృద్ధే మా ధ్యేయం. తెలంగాణ ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయబోతున్నాం. ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి ఆ వాగ్దానాన్ని నెరవేర్చారు. రాష్ట్రంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికలు పూర్తయ్యాయి. దానిపై విమర్శించడానికి భారాసకు అవకాశం లేకుండా పోయింది. శాంతిభద్రతలను కాపాడుకుంటూ ముందుకు వెళుతున్నాం. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి సమస్యలు లేవు. ఏమైనా ఉంటే పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.

ఫామ్ హౌస్‌లో పడుకోవడానికి తాను కేసీఆర్‌ని కాదని, క్యాలెండర్ డేట్ ప్రకారం నిర్దిష్టంగా ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యాశాఖ మీద అనేక రివ్యూలు చేశామని, ఏ ఒక్క శాఖ ఖాళీగా లేదని అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారని, సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. కేంద్రంలో అన్ని శాఖల మంత్రులను కలుస్తున్నామని, బీజేపీ పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు కూడా కేంద్రాన్ని కలవలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌కు ఓట్లు వేయకపోతే ప్రజల తప్పు అన్నట్టు కెసిఆర్ మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి వేయించారని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసుకొని కేంద్రం నుంచి రావాల్సిన అంశాలు...పక్క రాష్టంతో సంబంధాలు కొనసాగిస్తామని, రోజుకు 18 గంటలు పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్‌పై కమిషన్ తాము ప్రతిపాదించలేదని.. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో డిమాండ్ చేశారని, దీంతో రిటైర్డ్ జడ్జితో విచారణకు ఆదేశించామన్నారు. వాళ్లు కమిషన్ అడిగారు.. మేము కమిషన్ వేశామని.. కేసీఆర్ తన వాదనను కమిషన్ ముందు వినిపించుకునే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

## వరదల్లో ప్రభుత్వం చేసే ప్రతి సహాయం

# ప్రజల్లో మనోధైర్యాన్ని నింపాలి

### -ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : వరదల సంసిద్ధత మరియు సహాయక చర్యలపై గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు వ్యవసాయ, మార్కెటింగ్,కార్పొరేషన్, జౌలీ మరియు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. మొదటగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వరదల పై ముందస్తు తీసుకున్న జాగ్రత్తలు మరియు చేపట్టిన చర్యలను మంత్రులకు వివరించారు. అనంతరం ఉ ప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వరదల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకూడదని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఉన్న అధికారులు అందరికీ వరదల పట్ల అందరికీ అవగాహన ఉందని, దానికి తగినట్టుగా యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేసుకొనిగత ప్రభుత్వం కంటేమెరుగైన సౌకర్యాలు సేవలు ప్రజలకు అందించాలనిమంత్రి తెలిపారు. వరదల్లో వరద బాధితులకు ప్రభుత్వం చేసే ప్రతి సహాయం ప్రజలలో మనోధైర్యాన్ని నింపే విధంగా ఉండాలని ఆయన తెలిపారు. కథలను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, తగినన్ని లాంచీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలకు కావలసిన సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించదని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రోడ్లు భవనాల శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖలు అప్రమత్తంగా ఉంటూ డ్రైనేజీలు మరియు రహదారులకు త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా వరదలు వచ్చినప్పుడు సీజనల్ వ్యాధులు నుండి ప్రజలను కాపాడేందుకు చేపట్టవలసిన చర్యలను ఆరోగ్య శాఖ పెట్టాలని మంత్రి సూచించారు. అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు వరదలపై ప్రజలను సమన్వయ పరచాలని మంత్రి తెలిపారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి వరదల వల్ల ప్రాణ నష్టం ఆస్తి నష్టం రైతులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏదైనా విపత్తు సంభవించినప్పుడే మనలోని సమర్థత బయటపడుతుందని, వరదలు ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగంసంసిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాచలం రామాలయ పరిసరాలలో వరద నీరు చేరకుండా నీటిని గోదావరిలో ఎత్తిపోసేందుకు తగినర్ని మోటర్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావతి ప్రాంతంలో ఏదైనా సమస్య తలెత్తినప్పుడు అధికారులు పై అధికారుల ఆదేశాల కోసం చూడకుండా సత్వరమే నిర్ణయాలు తీసుకొని ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని మంత్రి కోరారు. పోలీస్ శాఖఅప్రమత్తంగా ఉంటూవరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం మరియు ఆహార పదార్థాలు అందించడం చేయాలని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, కూనంనేని సాంబశివరావు, భద్రాచలం నియోజకవర్గ శాసనస సభ్యులు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ చింతపండు నవీన్, జడ్పీ ఛైర్మన్ కంచికచర్ల చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్వేణుగోపాల్, ఐటీడీఏ పీవో రాహుల్మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ విద్యారంగా సమస్యలు పరిష్కరించాలి

### -పి. డి. ఏస్. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల. ఆజాద్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వ విద్యాసంస్థలను నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి కనిపించడం లేదని స్థానిక ఎస్సార్ .అండ్ బి.జీ. యన్.ఆర్ కాలేజీలో ఎర్పట్ చేసిన ముఖ్యుల సమావేశంలో పి.డి .ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పాల్గొని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు ప్రభుత్వం వసతి గృహాలలో పాఠశాలలో కళాశాలలో కనీస మౌలిక వసతులు కూడా కల్పించినటువంటి దౌర్భాగ్య స్థితి నెలకొందన్నారు. గత విద్యాసంస్థల ప్రారంభం కంటే ముందుగానే ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఒక్క అడుగు వేయలేదన్నారు. ముఖ్యమంత్రి విద్యారంగ బలోపేతం కోసం విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు కానీ కనీసం నేడు విద్యాశాఖ మంత్రి కూడా నియమించలేదన్నారు తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మరియు వసతి గృహాల సమస్యలు పరిష్కరించడం కోసం పిడిఎస్యు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల కళాశాల మరియు వసతి గృహాలు సర్వేలు నిర్వహించి ఆందోళన కార్యక్రమాలకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్ర్యమంలో పి. డి. ఏస్. యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ కాలేజీ నాయకులు వినయ్, నరేంద్, శ్రీను, విష్ణు, పృథ్వి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ని కలిసిన కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం నగరంలో నూతన కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అభిషేక్ అగస్త్య కు గురువారం స్థానిక 35వ డివిజన్ సిపిఎం కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ కు వెళ్లి బాధ్యతలు చేపట్టిన అభిషేక్ అగస్త్య ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువతో సత్కరించారు..

## షేక్.కరీం ని పరామర్శించిన జడ్పీటిసి బెల్లం శ్రీనివాస్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్.కరీం అనారోగ్యంతో ఖమ్మం పట్టణంలోని ఆరోగ్య హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు గురువారం కరీం ని పరామర్శించిన తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు %డ% మండల జెడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు

## గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి

### ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అద్యాక్షార్యదర్శులు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి పియంపిలపై ఎన్ఎంసి టిఎస్ఎంఎసి లు కలిసి సంయుక్తంగా చేస్తున్న దాడులను ఆపాలని ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అద్యాక్షార్యదర్శులు బొమ్మినేని కొండలరావు బోయినపల్లి శ్రీనివాస్ రావులు కోరారు. మండల కేంద్రంలో గురువారం మండలకమిటీ సమావేశం మండలాద్యాక్షుడు పుల్లారెడ్డి అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా జిల్లా అద్యక్షార్యదర్శులు బొమ్మినేని కొండలరావు బోయినపల్లి శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ 428జివోని సవరించాలని డిమాండ్ చేశారు. ఎన్ఎంసి టీఎస్ఎంఎసీలు చేస్తున్న దాడులతో ఆర్ఎంపిల జీవితాలు అంధకారంలో పడే ఆవకాశం ఉ ందని ఆవేదన వ్యక్తంచేశారు.ఆర్ఎంపిలు ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని అడ్డగోలు వైద్యం చేస్తే ఇబ్బందులు ఎదుర్కొవాల్సిఉంటుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా సహయ కార్యదర్శి ఎస్వీ జిల్లా కమిటీ సభ్యులు ముజీ సిహెచ్ భాస్కర్ రావు ఎంకె ప్రసాద్ ఎస్ భాస్కర్ రెడ్డి బి గోపి యం రమేష్ శశిభూషణ్ రెడ్డి ఎసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ పై విద్యార్థులకు

# అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు


### -ట్రాఫిక్ ఏసీపీ





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లు వాహనాలు డ్రైవింగ్ చేయవద్దని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు. నగరంలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసుల తనిఖీలో అధిక సంఖ్యలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఈరోజు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని రిక్కబజర్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని రోడ్డు ప్రమాదంలో ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని, తమ పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు,వాహనాల యజమానులకు సూచించారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మైనర్లు తెలిసి తెలియని డ్రైవింగ్ తో జరుగుతున్న ప్రమాదాలు దృష్టిలో ఉంచుకొని మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠినంగా వ్యవహరిస్తు...మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై, వాహనాలు ఇస్తూ ప్రోత్సాహిస్తున్న తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతున్నారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్, పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 28 -06- 2024

# బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయుడికి ఘన సత్కారం

తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల : మండలంలోని పెద్దమడూరు గ్రామ ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న భద్రయ్య ప్రమోషన్ పై బదిలీ కావడంతో గ్రామస్తులు గురువారం ఆయనను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.వారిని సత్కరించిన వారిలో గ్రామస్తులు నల్ల ఉమేష్ రుద్రోజు పురుషోత్తం మానుపాటి వెంకటేష్ దుబ్బ రాజశేఖర్ చంద్రగిరి సంపత్ మలిపెద్ది వెంకటేష్ మానుపాటి ఉపేందర్ ఒగ్గు మల్లేష్ ఆకవరం రాజు జోగు శ్రీశైలం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జిల్లాలో రైతులక సేద్యానికి విత్తనాలు ఎరువులు లోటు లేకుండా చూసుకోవాలి

## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి తన ఛాంబర్ లో వ్యవసాయ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాలు ప్రారంభమై రైతులు సేద్యం చేసే సమయం ఆసన్నమైన నందన రైతులకు అవసరమైన విత్తనాలు కానీ ఎరువులు కానీ కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి జిల్లాలో సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎరువుల విత్తనాల నిలువల గణాంకాలు తెలియజేశారు వనపర్తిజిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్. వనపర్తి జిల్లా మీడియా పౌరసమాచార అధికారి సీతారాం నాయక్ వ్యవసాయ ఏ.డి. లు. మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోటస్‌పాండ్ బఫర్ జోన్‌లో నిర్మాణాలు

## స్థానికుల తీరుపై మండిపడ్డ కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, జూన్27తెలంగాణ ముచ్చట్లు : జూబ్లీహిల్స్ లోటస్ పాండ్‌లోని బఫర్ జోన్‌లో నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిషనర్ ఎ.వి. రంగనాథ్ మండిపడ్డారు. గురువారం లోటస్ పాండ్ పరిసర ప్రాంతాల్లోని నిర్మాణాలను ఆయన పరిశీలించారు. చెరువుల అక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవంటూ భవన నిర్మాణ దారులను ఆయన హెచ్చరించారు. అయితే లోటస్ పాండ్ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించి నిర్మాణ పనులు చేపట్టడంపై ఆయన మండిపడ్డారు. ఇందుకు సంబంధించి పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఎ.వి.రంగనాథ్ ఆదేశించారు. చట్టానికి వ్యతిరేకంగా పని చేసే ఉద్యోగులపై కొరడా ఝుళిపిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈవీడీఎం కమిషనర్‌గా ఎ.వి.రంగనాథ్ తాజాగా బాధ్యతలు చేపట్టారు. ఆ మరుసటి రోజు నుంచి జీహెచ్‌ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఆయన ఉక్కుపాదం మోపారు. మరోవైపు ఇదే లోటస్ పాండ్‌లోని వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైయస్ జగన్ నివాసంలో నిర్మించిన అక్రమ పార్కింగ్ స్థలాన్ని ఇటీవల జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేసిన విషయం విధితమే.

# నేడు వరంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి

- వరంగల్ రెండోరాజధానిగా అభివృద్ధి
- పలు పరిశ్రమల ఏర్పాటు, ఆసుపత్రి నిర్మాణాలపై పరిశీలన
- అధికారులతో సమీక్ష ఉంటుందన్న మంత్రి కొండా సురేఖ



వరంగల్,జూన్27తెలంగాణ ముచ్చట్లు : వరంగల్‌ను రెండో రాజధాని చేసే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కార్యాచరణ ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉందన్నారు. మధ్యాహ్నం 1గంటకు టెక్స్ టైల్ పార్క్ కు చేరుకుని పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన పై సీఎం పరిశీలస్తారనితెలిపారు. వరంగల్‌లో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శిస్తారని చెప్పారు. హనుమకొండ కలెక్టరెట్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సీఎం రివ్యూ చేస్తారని వెల్లడించారు. వరంగల్ మాస్టర్ ప్లాన్ అంశం చర్చకు వస్తాయని, గతంలో ఉన్న మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలు సొంత ఎజెండాతో చేసిందని అర్థం అయ్యిందన్నారు. దాన్ని మార్చాల్సి ఉందని చెప్పారు. 3 నెలల కాలవ్యవధి పెట్టి మాస్టర్ ప్లాన్ తయారీ చేస్తామని స్మార్ట్ సిటీ పనుల అంశం చర్చ ఉంటుందని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అంశం చర్చిస్తామని సురేఖ తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, దాని సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తామని, మమూనూర్ ఎయిర్ పోర్ట్ అంశం కూడా చర్చకు వస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు చేశామని వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్‌లో హైదారాబాద్ నుంచి టెక్స్ టైల్ పార్క్ కు 12 గంటలకు సీఎం చేరుకుంటారని చెప్పారు. టెక్స్ టైల్ పార్క్ సందర్శించి కొత్త కంపెనీల స్థాపన, ఉపాధి కల్పన,కోసం ప్రభుత్వ పరంగా చేపట్టాల్సి అంశాలపై సీఎం పరిశీస్తారని తెలిపారు. అక్కడ నుంచి సెంట్రల్ జైల్ కూల్చి ఆ స్థలంలో నిర్మిస్తున్న హాస్పిటల్ నిర్మాణ పనులను సీఎం పరిశీలిస్తారని చెప్పారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్ కు చేరుని వనమహోత్సం ప్రారంభించి ప్రజాప్రతినిధులు , అధికారులతో కలిసి రివ్యూ చేపడతారని వెల్లడించారున. హనుమకొండ కలెక్టరేట్ లో 15 అంశాలపై సీఎం రేవత్ రెడ్డి సుదీర్ఘంగా రివ్యూ చేస్తారని చెప్పారు. శ్రీ భద్రకాళి గుడి మాఢ వీధుల నిర్మాణం, వరంగల్ నూతన మాస్టర్ ఎ÷-లాన్, కాలోజీ కళాక్షేత్రం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్మార్ట్ సిటీ పనులు, రింగ్ రోడ్, మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్దరణలంటి అంశాలపై రివ్యూ మీటింగ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ వల్ల రెండు నెలలు పనులు చేయలేకపోయామని ఇప్పటికే నయింనగర్ నాలా పనులు, బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. గ్రేటర్ వరంగల్ లో పెండింగ్ పలనులను స్పీడ్ గా పూర్తిచేసేందుకు సీఎం రివ్యూలో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చెప్పారు.

## సీతారామ ట్రయల్ రన్

# విజయవంతం

- గోదావరి వద్ద మంత్రి తుమ్మల పూజలు
- అధికారులు, ఇంజనీర్లకు మంత్రి అభినందనలు

ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : ఉమ్మడి ఖమ్మం జిల్లా కలల ప్రాజెక్టు సీతారామా ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమవుతోంది. గురువారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయ్యింది. ప్రాజెక్టులోని మొదటి పంపు నుంచి గోదావరి జలాలను ట్రయల్ రన్‌లో విడిచి పెట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రయల్ రన్ సక్సెస్ అయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులతో కలిసి మోటార్ల ట్రయల్ రన్‌ను పర్యవేక్షించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో మంత్రి తుమ్మల హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 నాటికి ప్రాజెక్టుకు సంబంధించిన పక్రియను పూర్తి చేసి ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు తగ్గట్టుగానే ముందస్తుగా ట్రయల్ నిర్వహించింది. ఈ మేరకు మంత్రి తుమ్మల సమక్షంలో ట్రయల్ రన్ జరిగింది.ఉమ్మడి ఖమ్మంలోని సుమారు పది లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ఉద్దేశించి అశ్వాపురంలో సీతారామ ప్రాజెక్ట్‌ను మంత్రి తుమ్మల లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు దాదాపు పూరత్యింది. దీనికి సంబంధించిన ట్రయల్ రన్‌ను గురువారం చేపట్టారు. మొదటి పంపు నుంచి గోదావరి నీళ్లు ఎగసి పడుతుంటే మంత్రులు, ప్రజాప్రతినిధులు సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భూమాతకు ప్రణమిల్లారు. ఎన్నో ఏళ్ల ప్రజల కల నెరవేరే సమయం ఆసన్నమైందన్న మంత్రులు వీలైనంత త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. తన చివరి కోరిక ఖమ్మం జిల్లా ప్రజలకు గోదావరి జలాలు అందివ్వడమేనని అది నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రాజెక్టులో భాగమైన ఇంజనీర్లకు, భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. 2004 కంటే ముందే దీనికి ప్రతిపాదనలు సిద్ధమైన రూపుదాల్చలేదు. 2016 ఫిబ్రవరి 16న కేసీఆర్ సీఎం హోదాలో శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ హయాంలో పనులు పూర్తి అయ్యాయి. గత కేసీఆర్ ప్రభుత్వంలో 17 వేల కోట్ల అంచనాతో ప్రతిష్టాత్మకం గా సీతారామ ప్రాజెక్టు చేపట్టారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ ట్రయల్‌రన్‌లో పాల్గొని అధికారులతో కలసి పంప్ హౌస్ మోటార్ల పనితీరును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.







# నీట్ పేపర్ లీకేజిపై సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

-డి.వై.యఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్.బసీరుద్దీన్

-డ్రక్స్ నిర్మూలనకై యువత కదిలిరావాలి,మాఫియాపై తిరగబడాలి.

-డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు -చింతల.రమేష్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన నీట్ పేపర్ లీకేజిపై కుంభకోణంపై సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ, యన్.టీ.ఏ నీ రద్దు చేయలని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్.బసీరుద్దీన్ డిమాండ్ చేశాడు. స్థానిక ఖమ్మం ఖానాపురం హవేలీలోని సత్తెనపల్లి రామకృష్ణ భవన్ లో డి.వై.యఫ్.ఐ రఘునాథపాలెం మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేపర్ లిక్ కావడం వల్ల 24 లక్షల మంది విద్యార్థులు, తల్లితండ్రులు భయాందోళనలో ఆవేదనలో ఉన్నారని,పార్లమెంట్ సమావేశాలలో మోడీ నీట్ స్కామ్ పై స్పందించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్కామ్ నీ ప్రకదారి పట్టించి, బీజేపీ నాయకులు చేసిన అవినీతిని బయటకు రాకుండా మోడీ జేబు సంస్థ అయిన సీబీఐ కి అప్పజేపారని, వెంటనే సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ, యన్.టీ.ఏ నీ రద్దు చేయలని, రాష్ట్ర ప్రభుత్వాలకు నీట్ నిర్వహణ ఇవ్వాలని, దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశాడు. అనంతరం డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ మాట్లాడుతూ డ్రక్స్ మాఫియాపై యువత తిరగబడాలనీ,ఖమ్మం జిల్లా వ్యాప్తంగా డ్రక్స్ నిర్మూలనకై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని,యువజన సమస్యలపై డి.వై.యఫ్.ఐ సర్వేలు కొనసాగుతున్నయని, జిల్లాలో ఉన్న యువత పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి.వై.యఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి.శ్రీనివాస్,జిల్లా నాయకులు రావులపాటి. నాగరాజు,మండల అధ్యక్ష,కార్యదర్శులు షేక్. షరీఫ్,నరేష్,నాయకులు షేక్.ఇమామ్,అబ్దుల్,ఝాన్సి,రాహుల్,సురేష్ తదిరులు పాల్గొన్నారు.

# మహిళలకు సర్టిఫికెట్లు కుట్టుమిషన్ అందజేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి




కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు : కాజీపేట బాపూజీ నగర్ లోని ఆల్ఫా ఒమేగా హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ లో మహిళల ఉచిత కుట్టు మిషన్ లో రెండవ బ్యాచ్ శిక్షణను విజయవంతంగా గురువారం పూర్తి చేసుకున్నారు ఆ ట్రస్ట్ చైర్మన్ జాన్ మార్కండేయ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను లక్కీ డ్రాలో వెళ్లిన వారికి కుట్టుమిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, సమత రాజు, నిఖిల్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

## 130 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి మరియు మంత్రులు








ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : గురువారం కొత్తగూడెం పట్టణంలో తాగునీరు మరియు రహదారులకు సంబంధించి సుమారు 130 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు వ్యవసాయ, మార్కెటింగ్, కార్పొరేషన్, జౌలీ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఉపముఖ్యమంత్రి పట్టి విక్రమార్క మరియు మాట్లాడుతూ ఎన్ని రకాల ఆటంకాలు ఉన్న.. రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి చూపిస్తామని, ఆగస్టు కాదు అంతకన్నా ముందే చేసి చూపిస్తాం, ఈ కార్యక్రమాన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. ఇక రైతు భరోసా విషయానికొస్తే ఎవరికి ఇవ్వాలి, ఎలా పంపిణీ చేయాలి అన్నది ప్రజల నుంచి అభిప్రాయం సేకరించి, విధి విధానాలు రూపొందించి, అసెంబ్లీలో చర్చకు పెట్టి చట్టం చేసి కచ్చితంగా రైతు భరోసా ఈ రాష్ట్ర రైతులకు అందజేస్తామన్నారు. ప్రజల సొమ్ము నిరుపయోగం కాకుండా, ప్రజల డబ్బుకు జవాబుదారీగా ఉంటామన్నారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన నాయకులు ఖజానాను దోపిడీ చేశారు, ఎవరికి పడితే వారికి పంచారు.. 7 లక్షల కోట్ల అప్పు చేసి పారిపోయారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మాత్రం రూపాయి రూపాయి పోగు చేసి అర్థవంతంగా ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తుందన్నారు. సంపదను సృష్టిస్తాం.. ఆ సంపదను రాష్ట్ర ప్రజలకు పంచుతామని ధీమా వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పేరుతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి గత పది ఏళ్ళు పాలించిన వారు 42 వేల కోట్లు అప్పు తెచ్చారు, అయినా ఇంటింటికి తాగునీరు రాని దుస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. కొత్తగూడెం పట్టణంలో తాగునీటి సరఫరాకు సుమారు 130 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం వచ్చిందని, నల్గొండ జిల్లాలోని ఆలేరు నియోజకవర్గానికి 150 కోట్లతో తాగునీరు అందించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. కొత్తగూడెం, పాల్వంచ రెండు పట్టణాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు అవకాశం ఉంటే తప్పకుండా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం పట్టణానికి ఒకటే దారి ఉంది.. ట్రాఫిక్ జామ్ అయితే ఇబ్బందులు ఏర్పడతాయి... ఈ సమస్య పరిష్కారానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి గాను స్థల సేకరణ కూడా పూర్తయిందని తెలిపారు. ఆర్ఓబి నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధులు మంజూరు చేశారని, రాష్ట్రవ్యాప్తంగా ఆర్వో బీల నిర్మాణానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. కావలసినంత స్థలం, నీరు, బొగ్గు అందుబాటులో ఉన్నందున రామగుండంలో సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం, త్వరలోనే శుభవార్త వింటారని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్తగూడెంలో ఐటీ హబ్ నిర్మాణానికి కావలసిన స్థలం ఏర్పాటు చేసేందుకు సింగరేణి యాజమాన్యంతో చర్చిస్తానని, టైర్ టు సిటీ, పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం అభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడి ఐటి హబ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి 9000 కోట్లు ఖర్చు చేసి ఒక ఎకరాకు కూడా నీరు ఇవ్వలేకపోయారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వివరాలన్నిటిని తెప్పించుకున్నాం, ఆరు నెలల్లో పూర్తి చేయగలిగేవి ఏంటి, ఏడాదిలో, మూడు సంవత్సరాల కాలంలో, ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉన్న అన్ని ప్రాజెక్టులను గుర్తించామని తెలిపారు. వీటినీ ప్రాధాన్యత క్రమం లో పూర్తి చేసి సాగునీరు అందిస్తాం, త్వరలోనే సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని పారిస్తామన్నారు. 70 కోట్లతో వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ ను అనుసంధానం చేస్తున్నట్టు వివరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో 124 కోట్లతో చేపట్టిన ప్రతి ఇంటికి మంచినీరు అందించే పథకం రానున్న ఐదు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా డి ఎం ఎఫ్ టి నాలుగు కోట్ల నిధులతో పట్టణంలోని డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 148 కోట్లతో 12 ఆర్ఓబి లు హేతుబంధు క్రింద మంజూరు అయినవని వాటిల్లో కొత్తగూడెం ఆర్ఓబి కూడా ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. కొత్తగూడెం ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడటం తెలుసుకొని ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఎయిర్ కండిషన్స్ ఏర్పాటు చేశామన్నారు. నా దృష్టికి వచ్చిన జిల్లా సమస్యలు అన్నింటిని జిల్లా ఇన్చార్జి మంత్రిగా పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కొత్తగూడెం పట్టణంలో తాగునీటి సమస్య ఉండేదని, గత ప్రభుత్వం తాగునీటి సమస్యకు పరిష్కారం చూపలేదన్నారు. ఈనాడు పేదల ప్రభుత్వం పట్టణంలోని మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడం జరిగిందన్నారు. సుమారు 125 కోట్ల రూపాయలతో కొత్తగూడెం మున్సిపాలిటీలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా మంచినీటి పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో ఇంకా కొన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని, అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం వహిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేశామన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సుమారు 35000 కోట్లతో రైతు రుణమాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలిపారు. గోదావరి నీటితో ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు నల్లగొండ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు లిఫ్ట్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం రాజకీయ ధన లబ్ధి కోసం దొరికిన కాడికి అప్పులు చేసి కనీసం ఒక ఎకరానికి కూడా సాగునీరు అందించలేదని తెలిపారు. పేదోడి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈరోజు సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ట్రైల్ రన్ ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోసాం అని, రైతులను రాజులను చేస్తామన్న ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నింటిని తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థికపరమైన ఇబ్బందుల వలన అనేక విభజన సమస్యలు ఉన్న కేంద్ర ప్రభుత్వం నుంచి విజయవాడ హైదరాబాద్ ఆరు లైన్ల రోడ్డు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు తీసుకువచ్చారని, అదేవిధంగా కొత్తగూడెం వయా తొర్రూర్ ఇల్లందు మీదుగా వలిగొండ కు జాతీయ రహదారి మంజూరు అయిందని, సగం టెండర్లు పూర్తి అయినవి మిగతావి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ జిల్లా వాసిగా కొత్తగూడెం లో నీకు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి గాను ఆ సీతారామస్వామి వారి ఆశీస్సులతో ఈరోజు సీతారామ ఎత్తిపోతల పథకం లో భాగంగా ట్రయిల్ రన్ ద్వారా పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోసేందుకు అంకురార్పణ జరిగిందన్నారు. ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి చొరవతో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ సీతారామ ప్రాజెక్టు పనులను ముందు సాగించడానికి నిధులు సమకూరుస్తామని వారు హామీ ఇచ్చారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో మిగిలిన సెకండ్ ఫేస్ మరియు థర్డ్ ఫేస్ పనులను కూడా ఈ సంవత్సరం లో పూర్తిచేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గోదావరి జలాలను ఉపముఖ్యమంత్రి నియోజకవర్గానికి తరలిస్తామన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రానున్న రోజుల్లో జాతీయ రహదారులు తోపాటు జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా రైతులు, ప్రజా ప్రతినిధులు, మరియు ప్రజల నుండి అభిప్రాయ సేకరణ తీసుకొని విధివిధానాలు రూపొందించే పని ఉప సంఘం ఇప్పటికే మొదలు పెట్టిందని, త్వరలో రైతు భరోసా పై పూర్తిస్థాయి విధివిధానాలు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం జిల్లా అని పామాయిల్ సాగుకు కేంద్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం సభాధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా తాగునీటి సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయడం మరియు శంకుస్థాపన చేయడానికి ఉపముఖ్యమంత్రి మరియు మంత్రులు జిల్లాకు విచ్చేయడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సి తీన్మార్ మల్లన్న,మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, మాజీ ఎంఎల్సి బాలసాని లక్ష్మీ నారాయణ, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మున్సిపల్ కమీషనర్ శేషాంజన్ స్వామి, ఇంజనీర్లు రవికుమార్, రాము, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మిత్రపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# స్పీకర్‌తో విపక్ష నేత రాహుల్ భేటీ

### - ఎమర్జెన్సీ ప్రస్తావనపై అభ్యంతరం

### - స్పీకర్‌కు లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ,జూన్27తెలంగాణ ముచ్చట్లు : లోక్‌సభ స్పీకర్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమర్జెన్సీ పై ఓం బిర్లా చదివిన తీర్మానం లోక్‌సభలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే లోక్‌సభ లో విపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం స్పీకర్ వద్ద ఈ వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైపు.. సభాపతి నుంచి ఇలాంటి రాజకీయ ప్రస్తావన రావడం పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ జరగలేదని కాంగ్రెస్ పేర్కొంది. విపక్ష నేతగా గుర్తింపు పొందిన అనంతరం రాహుల్ గాంధీ 'ఇండియా' కూటమి నేతలతో కలిసి తొలిసారి స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు పనితీరు గురించి చాలా అంశాలు చర్చకు వచ్చాయి. స్పీకర్ 'ఎమర్జెన్సీ ప్రస్తావన తీసుకురావడాన్ని రాహుల్ లేవనెత్తారు. ఇది రాజకీయపరమైన అంశమని, దీనిని నివారించి ఉండొచ్చని చెప్పారని కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు.. ఆయన కూడా స్పీకర్‌కు ఈ వ్యవహారంపై ఓ లేఖ రాశారు. పార్లమెంట్ విశ్వసనీయతపై ప్రభావం చూపుతోన్న ఓ తీవ్రమైన అంశం నేపథ్యంలో ఈ లేఖ రాస్తున్నాను. 50 ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీని మీరు ప్రస్తావించడం దిగ్భ్రాంతికరం. సభాపతి నుంచి ఇలాంటి రాజకీయ ప్రస్తావన రావడం పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ చూడనిది. పార్లమెంటరీ సంప్రదాయాలను అపహాస్యం చేయడంపై కాంగ్రెస్ తరఫున ఆందోళన వ్యక్తం చేస్తున్నాను అని కేసీ వేణుగోపాల్ తన లేఖలో పేర్కొన్నారు. 1975జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమ్జ్గ్గ÷న్సీ విధించారు. పలువురు ప్రతిపక్ష నేతలను ప్రభుత్వం జైళ్లలో పెట్టింది. మీడియాపై ఆంక్షలు విధించింది. న్యాయ వ్యవస్థపైనా నియంత్రణలు అమలు చేసింది. ఎమ్జ్గ్గ÷న్సీ విధించి 49 ఏళ్లు పూర్తయి 50వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఈ సభ బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని రక్షించడంతోపాటు దాని విలువలకు కట్టుబడి ఉందని హామీ ఇస్తున్నా' అని స్పీకర్ బుధవారం పేర్కొన్నారు. స్పీకర్ మాట్లాడుతున్న సమయంలో కాంగ్రెస్ సహా విపక్ష నేతలు నిరసన వ్యక్తం చేశారు.




## సైడ్ ట్రైన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు : కాజీపేట జూబ్లీ మార్కెట్లో రూ 26 లక్షల వ్యయంతో సైడ్ డ్రెయిన్ పనులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి, గుంటి కుమార్, జనార్ధన్ ,భరత్ బిలాల్ ఇమ్రాన్ ,అక్రమ్, రియాజ్ శ్రీధర్ ,శ్రీనివాస్ జమ మసీద్ పెద్దలు హమీద్ తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీని అడ్డుకున్న పొన్నం: కౌశిక్ రెడ్డి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : పార్టీ మారినోళ్లకు సిగ్గు, శరం, లజ్జ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయనివ్వటం లేదన్నారు. దీనిపై కోర్టు లో పిటిషన్ వేశానన్నారు. స్థానిక శాసన సభ్యుడు పంపిణీ చేయవచ్చని కోర్టుకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. జీవో ను కచ్చితంగా ఫాలో కావాల్సిందే అని కోర్టు చెప్పిందన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయకుండా తనను మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అన్న ఏ హోదాతో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్నారని ప్రశ్నించారు. తాము కూడా ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన వాళ్లమేనన్నారు. 'ఇవాళ మమల్ని ఇబ్బంది పెడుతున్నారని, రేపు మేము అధికారం లోకి వచ్చాక చూపిస్తాం. నన్ను ఇబ్బంది పెట్టండి కానీ, హుజురాబాద్ ప్రజలని ఇబ్బంది పెట్టొద్దు' ' అని ఆయన అన్నారు

# డ్రగ్స్ వాడకంపై జాగ్రత్తగా ఉండాలి

## రాచకొండ సీపీ తరుణ్ జోషి హెచ్చరిక

హైదరాబాద్,జూన్27తెలంగాణ ముచ్చట్లు : సాధారణ ప్రజలు, విద్యార్థులు అందరూ డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి అన్నారు. తమ పరిసరాల్లో, కాలేజీల్లో, పాఠశాలల్లో మత్తు పదార్థాల వాడకం గురించి పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినం సందర్భంగా జూన్ 27, 2024 మహేశ్వరంలో యాంటీ డ్రగ్స్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత తమ వంతు భాధ్యత నిర్వహించాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శశాంక, పలువురు ఐపీఎస్ లు పాల్గొన్నారు.

# బీహార్‌లో కూలిన మరో వంతెన

## వారంలో నాలుగో ఘటన ఇది

పట్నా,జూన్27:బిహార్‌లో మరో వంతెన కూలిపోయింది. కిషన్‌గంజ్ జిల్లాలో బన్సుబరి శ్రవణ్ చౌక్ వద్ద మరియా నది ఉపనదిపై నిర్మించిన వంతెన గురువారం కూలిపోయింది. దీంతో బిహార్‌లో వారం రోజుల్లో నాలుగు వంతెనలు కూలిపోయినట్లు అయింది. భారీ వర్షం తాకిడికి ఈ వంతెన కూలిపోయిందని స్థానికులు పేర్కొన్నారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని తెలిపారు. 3 ఏళ్ల క్రితం అంటే గ్రామీణ పనుల విభాగం రూ. 25 లక్షల వ్యయంతో ఈ 70 మీటర్ల పొడవైన వంతెనను నిర్మించారని వారు తెలిపారు. ఇక ఈ నిర్మాణం పూర్తయి.. ప్రారంభించిన 6 సంవత్సరాలకే వంతెన దెబ్బతిందని వారు వివరించారు. ఈ వంతెన కూలిపోవడం అవినీతి ఎంత ప్రబలంగా ఉందనేందుకు నిదర్శనమని వారు స్పష్టం చేశారు. అంతేకాదు మరో కొత్త వంతెనను నిర్మించాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఎందుకంటే... దిఘల్‌బ్యాంక్ బ్లాక్‌లోని తులసియా నుంచి ప్రధాన రహదారిని జయనగర్, లోహగ్గడకు ఈ మార్గం కలుపుతుంది. ఇది జాతీయ రహదారి 327ఈ కు అనుసంధానించ బడుతుందని తెలిపారు. గత వారం రోజుల్లో సివాన్, అరారియా జిల్లాల్లో వంతెనలు కుప్పకూలిన సంగతి తెలిసిందే. మరోవైపు.. కూలిన వంతెన అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# వినుకొండ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## భార్యాభర్తలు దుర్మరణం

వినుకొండ,జూన్27: పల్నాడు జిల్లా వినుకొండ సమీపంలోని కొత్తపాలెం వద్ద ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అనంతపురం-గుంటూరు జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున ఇన్నోవా కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గుంటూరు జిల్లా లక్ష్మీపురానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం విశ్రాంత ఉద్యోగి సోమసి బాలగంగాధర్ శర్మ(78), ఆయన సతీమణి యశోద(67), డ్రైవర్ మృతి చెందారు. బాలగంగాధర్ శర్మ కుమారుడు హెచ్ఎస్వై శర్మ, ఆయనభార్య నాగసంధ్య,వీరి పిల్లలు కార్తిక్, అనుపమ తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో శర్మ, అనుపమ పరిస్థితి విషమంగా ఉందని పట్టణ సీఐ సాంబశివరావు తెలిపారు. కర్ణాటకలోని బళ్లారి నుంచి గుంటూరుకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాజీపేట్ బైపాస్ లైన్ ను తనిఖీ చేసిన రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్

## - అంచనా వేయం రూ 125 కోట్లు

## - కాజీపేట వరంగల్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి పై సమీక్ష.



కాజీపేట తెలంగాణ ముచ్చట్లు : కాజీపేట లో రూ 125 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బైపాస్ లైన్ , సికింద్రాబాద్ కాజీపేట సెక్షన్ ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గురువారం తనిఖీ చేశారు. కాజీపేట వరంగల్ రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులపై సమీక్షించారు ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రాకపోకలను సులభతరం చేయడానికి ప్లాన్ చేసిన ప్రధాన బైపాస్ లైన్లో కాజీపేట బైపాస్ లైన్ ఒకటి అన్నారు. దక్షిణ మధ్య రైల్వేలో కాజీపేట ప్రధాన జంక్షన్, ఈ జంక్షన్ సికింద్రాబాద్ - న్యూఢిల్లీ, సికింద్రాబాద్ - న్యూఢిల్లీ- చెన్నై, సికింద్రాబాద్ - హౌరా మధ్య రైలను కలుపుతుందన్నారు. సెక్షన్ లో సంవత్సరాల తరబడిగా రైలు రాకపోకలలో స్థిరమైన వృద్ధి నమోదు చేస్తుందని, తద్వారా సెక్షన్లో విపరీతమైన ఒత్తిని నెలకొంది, క్లిష్టమైన విభాగంలో రైలు కదలికలను మరింత సులభతరం చేయడానికి రైలు సామర్థ్యాలను పెంచడానికి బైపాస్ లైన్ చేపట్టడం జరిగిందన్నారు. రూ 125 కోట్ల పైగా అంచనా వ్యయంతో 21 కిలోమీటర్ల బైపాస్ లైన్ ను నిర్మిస్తున్నామని, ప్రాజెక్టులో భాగంగా ఆర్ యు ఆర్ పద్ధతి, మూడు ప్రధాన వంతెనలు, 31 చిన్న వంతల నిర్మాణం ఉంటుందని, సెక్షన్ పూర్తయిన తర్వాత రైలు కదలికలు సులభతరం చేస్తుందన్నారు, పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని శాఖల బృందాలు పనిచేస్తున్నాయన్నారు, అనంతరం సికింద్రాబాద్ నుండి కాజీపేట సెక్షన్ వరకు గల రైలు మార్గాన్ని లోగో క్యాబిన్లో ప్రయాణిస్తూ తనిఖీ చేశారు.మార్గమధ్యంలో ట్రాక్ వంతెనలు సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణ భద్రత అంశాలను పరిశీలించారు.వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ లో పునరాభివృద్ధి పనులను పరిశీలించి రెండు స్టేషన్లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో భాగంగా ఉన్నాయని, స్టేషన్లను వ్యాపార పరంగా స్థానిక వృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రయాణికులకు సౌకర్యాలు అందించడానికి మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం కాజీపేట రైల్వే స్టేషన్లో క్రూ బుకింగ్ లాబీ, రన్నింగ్ రూమ్ పరిశీలించి లోకో పైలట్లతో మాట్లాడి వాళ్ళ సమస్యలు తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ భారత కుమార్ జైన్, పలు విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు డ్రైవర్ ని కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు



కాజీపేట తెలంగాణ ముచ్చట్లు :బస్సు డ్రైవర్ ని కొట్టిన వ్యక్తిపై గురువారం కాజీపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన కొలిపాక రవి మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని రాంపల్లి వద్ద నివాసం ఉంటున్నాడని వారు తెలిపారు .గత 14 సంవత్సరాలుగా అతను ఆర్టీసీ వరంగల్ వన్ డిపోలో బస్సు డ్రైవర్ గా పనిచేస్తూన్నారని తెలిపారు. జూన్ 25న సాయంత్రం ఐదు గంటలకు విధి నిర్వహణలో భాగంగా హనుమకొండ బస్సు డిపో నుండి %టూ03గ్%0408 నెంబర్ సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణికులను ఎక్కించుకొని హైదరాబాద్ ఉప్పల్ కు వెళ్లి తిరిగి అదే రోజు హనుమకొండ కు వస్తుండగా మార్గమధ్యంలో కాజీపేటలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వద్ద వెనకాల నుండి %టూఖదీ%8583 నెంబరు గల కారు నడుపుతున్న డ్రైవర్ కారును వేగంగా ముందుకు వచ్చి వాహనాన్ని బస్సు ముందు ఆపి బస్సు ఆపడంతో వెంటనే అట్టి కారు డ్రైవర్ బస్సులోకి ఎక్కి డ్రైవర్ ను నానా బూతులు తిడుతూ చేతులతో కొట్టడం జరిగిందని తెలిపారు.ప్రయాణికులు ఆపుతున్నప్పటికీ ఆగకుండా డ్రైవర్ను దౌర్జన్యంగా కొట్టడంతో బలమైన గాయాలు అయ్యాయాని తెలిపారు. కారు డ్రైవర్ పూర్తి వివరాలు తెలుసుకోగా అతను మడికొండ వినాయక నగర్ కు చెందిన రాకేష్ గా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్ తమ పై చేసుకున్న వ్యక్తి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బస్సు డ్రైవర్ గురువారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

# కోడలిని కిరాతకంగా చంపిన అత్త

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : నగరంలో దారుణం జరిగింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్ లో కోడలిని అతి కిరాతకంగా చంపింది ఓ అత్త. వివరాల్లోకి వెళ్తే అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్ లో అజ్మీరీ బేగమ్ ఫ్యామిలి నివాసం ఉంటుంది. కుటుంబంలో ఏవో సమస్యలు తలెత్తడంతో అజ్మీరీ బేగమ్ కు, అత్తకు మధ్య వివాదం జరిగింది. దీంతో ఇద్దరు పరస్పరంగా దాడులు చేసుకున్నారు. ఒక్కసారిగా కోపంతో ఊగిపోయిన అత్త కోడులిని చున్నీతో గొంతు నులిమి చంపింది. ఇంతటితో ఆగిందా తనకేం సంబంధం లేదన్నట్టు పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన కోడలికి తనకు మధ్య గొడవ జరిగిందని ..తన కోడలు ఉన్నట్టుండి ఉలుకూ పలుకూ లేకుండా పడిపోయిందని చెప్పింది. వివరాలు తీసుకున్న పోలీసులు క్లూ టీంతో స్పాట్ కు చేరుకన్నారు. విచారణ చేసి అత్తే చున్నీతో హత్య చేసిందని కనిపెట్టారు. అత్తను అదుపులోకి తీసుకున్న అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్న పో లీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సారు..కారు నడిపారు

## టెస్ట్ డ్రైవ్‌లో పాస్ అయిన కెసిఆర్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొత్త అవతారంలో కనిపించారు. డ్రైవర్‌గా మారి ఓమ్నీ వ్యాన్‌ను స్వయంగా నడిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. డాక్టర్ల సలహా మేరకు ఆయన కారును నడిపి చూశారు. బాత్‌రూమ్‌లో జారిపడ్డ ఘటనలో కేసీఆర్‌కు తుంటి ఎముక ఫ్రాక్చర్ అయిన విషయం తెలిసిందే. ఆ గాయం నుంచి ఆయన క్రమంగా కోలుకుంటున్నారు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన కేసీఆర్.. తొలుత వాకర్ సహకారంతో అడుగులు వేయడం మొదలుపెట్టారు. ఇప్పుడు ఆ ఫ్రాక్చర్ దాదాపు నయం కావడంతో స్వయంగా కారు నడిపి చూడాలంటూ వైద్యులు ఆయనకు సూచించారు. డాక్టర్ల సలహా మేరకు కేసీఆర్ ఇలా ఓమ్నీ వ్యాన్ నడిపారు. దీంతో కేసీఆర్ సాధారణ స్థితికి చేరుకుంటున్నారంటూ బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సారు మళ్లీ కారు నడపడం మొదలుపెట్టారంటూ సోషల్ మీడియా వేదికగా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా తుంటి ఎముక ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాకముందే కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల క్షేత్రంలో ప్రచారం నిర్వహించారు. అసలే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీని గ్టటెక్కించేందుకు ఆయన నడుంబిగించారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బస్సు యాత్రలు కూడా చేపట్టారు. అయినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఆశాజనక ఫలితాలు రాలేదు. ఇక జనాలతో మమేకం అయ్యేందుకు కేసీఆర్ కొన్ని కార్యక్రమాలను నిర్వహించారు.

# సింగరేణిని ప్రైవేటీ కరించేందుకే బొగ్గు గనుల వేలం

## - మోడీతో కుమ్మక్కయిన సిఎం రేవంత్ రెడ్డి

## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,జూన్27తెలంగాణ ముచ్చట్లు : సింగరేణిని ప్రైవేటీకరించేందుకే తెలంగాణ బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలం వేసిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతోపాటు బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంతో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కై.. బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అందుకే సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ తర్వాత సింగరేణి నష్టాల్లో ఉందంటూ పెట్టుబడుల ఉపసంహరణ కోసం రంగం సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. అయితే కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై సింగరేణి గనులను అమ్మకానికి పెట్టిన విషయం.. ప్రతి సింగరేణి కార్మికుని అర్థమవుతోందన్నారు. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన సకల జనుల సమ్మె కారణంగా సింగరేణి ప్రాధాన్యతను దేశం గుర్తించిందని చెప్పారు. ఈ సమ్మె జరిగిన సమయంలో.. దక్షిణాది రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతమే మన పార్టీ విధానమని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఉద్యమ కాలంలోనే కాదు.. అనంతర ప్రభుత్వంలో ఉన్నప్పుడు సైతం తమది ఇదే విధానమన్నారు. అందుకే ప్రైవేటు కంపెనీల ఒత్తిడులను పక్కన పెట్టి... రైతు బీమాను ఎల్ఐసీ ఇచ్చామని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతలను సైతం బీహెచ్ఈఎల్‌కి అప్పగించామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేయకుండా ఆపగలిగారన్నారు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రెండు బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు కేటాయించినప్పటికీ.. త్తటెడు తెలంగాణ బొగ్గును ఎత్తకుండా విజయవంతంగా అడ్డుకున్నామని కేటీఆర్ వివరించారు. అయితే కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు.. ఆ పార్టీ నాయకత్వం కలిసికట్టుగా తెలంగాణ బొగ్గు గనులను వేలానికి పెట్టాయని మండిపడ్డారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుక లేదన్న ఓ విధమైన భ్రమతోనే కాంగ్రెస్, బీజేపీలు ఈ కుటిల ప్రయత్నాలకు తెర తీశాయన్నారు. సింగరేణి కోసం మొదటి నుంచి పోరాటం చేసి... ఆ సంస్థను బలోపేతం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. సింగరేణి కష్టాల్లో ఉంటే కార్మికులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్న విషయాన్ని సైతం ఆ యా పార్టీల నేతలు మర్చిపోతున్నారన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణిని కాపాడుకుంటామని ఆ ప్రాంత నేతలకు ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారు.

తెలంగాణ TELANGANA MUCHATLU TELTEL12273 ముచ్చట్లు తెలుగు దిన పత్రిక

# సీతారామ ప్రాజెక్ట్ విజయ్ మాదంటే..మాదే

**- కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల పరస్పర ప్రకటనలు**

**- కెసిఆర్ కల సాకారమైందంటూ కెటిఆర్ ట్వీట్**

**- కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలు పెంచారన్న కాంగ్రెస్**





హైదరాబాద్,జూన్27 తెలంగాణ ముచ్చట్లు : సీతారామ ప్రాజెక్ట్ విజయ్ మాదంటే..మాదే అంటూ.. కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల పరస్పర ప్రకటనలు గుప్పించారు. సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతం అవ్వడంపై మాజీ మంత్రి కేటీఆర్ ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ నీటిపారుదల విభాగంలో కేసీఆర్ చేసిన కృషి మరో ఉదాహరణగా ఈ ప్రాజెక్టను చూపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు పది లక్షల ఎకరాలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగమైన ఇంజినీర్లకు, అధికారులకు, ఏజెన్సీలకు, ప్రజాప్రతినిధుల కు శుభాకాంక్షలు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ కల నెరవేరిందని సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ సక్సెస్‌పై బీఆర్ఎస్ పార్టీ ట్వీట్ చేసింది. 'ఉమ్మడి పాలకుల నిర్లక్ష్యంతో ఆగమైన తెలంగాణను పచ్చగా చేయడానికి కంకణం కట్టుకున్న కేసీఆర్ కల నిజమవుతున్న తరుణం.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 17 వేల కోట్ల అంచనాతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రయల్ రన్ సక్సెస్. గంగమ్మ జల సవ్వడులతో తడిచిన ఖమ్మం నేల. ఉమ్మడి ఖమ్మం మహబూబాబాద్ జిల్లాలోని లక్షలాది ఎకరాలకు అందనున్న సాగు నీరు.'అని అభివర్ణించింది. 2014 లోనే రూ. 3000 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుని, మీ కమిషన్ల కోసం రీడిజైన్ పేరుతో రూ.18,500 కోట్లకు పెంచి పదేండ్లు ఆలస్యం చేస్తిరని అంటూ కాంగ్రెస్ విమర్శలు చేసింది. ప్రాజెక్టుకు అవసరం అయిన అనుమతుల్లో, భూ సేకరణలో, బాధితులకు పునరావాసం అందించడంలో నిర్లక్ష్యం చేసి, మీరు మాత్రం అందినకాడికి దోచుకుంటిరని పేర్కొంది. ప్రజా ప్రభుత్వం వచ్చాక, జనవరి 7 నాడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష నిర్వహించి, ఆరు నెలల్లో పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణ మొదలుపెట్టారు. దాని ఫలితమే ఇప్పుడు నువ్వు చూస్తున్న ఈ గోదావరి జల కళ అంటూ ఎదురుదాడికి దిగింది. మీకు తెల్సిందల్లా అవినీతితో.. ఆగమాగం ప్రాజెక్టులు కట్టి, పడగొట్టడం, పంపుహౌజులను కట్టి, వరదతో ముంచెత్తడం, మంచి చేసే వారిపై దుష్ప్రచారాలతో బురద జల్లడం అని విమర్శించింది. ఇప్పుడు చెప్పు.. కాంగ్రెస్ వస్తే ఏమొచ్చే! ఎగిసిపడే గోదావరమ్మ జల కల వచ్చే! తెలంగాణ రైతన్నల జీవితాల్లో వెలుగొచ్చే అని పేర్కొంది. ప్రాజెక్టుతో ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని 10 లక్షల ఎకరాలకు సాగు నీరు అందనుంది. గోదావరి నదిపై దుమ్ముగూడెం దిగువన సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణం చేసి 70 టీఎంసీల సామర్థ్యంతో కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో 10 లక్షల ఎకరాలకు సాగు నీరు అందేలా ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. రూ. 17 వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టు పనులు కేసీఆర్ హయాంలోనే 70 శాతం పూర్తయ్యాయి. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా 10 లక్షల ఎకరాలకు నీరు అందనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆనందం వ్యక్తం చేశారు. కేసీఆర్ ముందు చూపుతో ఇదంతా సాధ్యం అయిందన్నారు. అయితే కేటీఆర్ కు కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చింది. 2014 లోనే రూ.3000 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుని, మీ కమిషన్ల కోసం రీడిజైన్ పేరుతో రూ.18,500 కోట్లకు పెంచి పదేళ్లు ఆలస్యం చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. జా ప్రభుత్వం వచ్చాక జనవరి 7, 2024 నాడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాజెక్ట్ పురోగతిపై రివ్యూ నిర్వహించి, ఆరు నెల్లలో పనులు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రారంభించారని పేర్కొంది. దాని ఫలితమే ఇప్పుడు నువ్వు చూస్తున్న ఈ గోదావరి జలకళ అని పేర్కొంది.ఇప్పుడు చెప్పు.. కాంగ్రెస్ వస్తే ఏమొచ్చే! ఎగిసిపడే గోదావరమ్మ జల కళ వచ్చే! తెలంగాణ రైతన్నల జీవితాల్లో వెలుగొచ్చే!' అని కాంగ్రెస్ ట్వీట్ చేసింది.అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఆ ప్రాజెక్టు పనులు 70 శాతం పూర్తయ్యాయి. మొత్తానికి ఆ ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను గురువారం నిర్వహించగా, విజయవంతమైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. మరో స్వప్నం సాకారమైన క్షణమిది.. కేసీఆర్ మహాసంకల్పం నెరవేరిన రోజు ఇది అని కేటీఆర్ పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు తన గుండెకాయ అని కేసీఆర్ గతంలోనే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న కరువును శాశ్వతంగా పారదోలే వరప్రదాయినికి కేసీఆర్ జీవం పోశారని కొనియాడారు. సీతారామ ప్రాజెక్టు పనులను శరవేగంగా పరుగులు పెట్టించి, పటిష్ఠ ప్రణాళికను తయారు చేసి యుద్ధ ప్రతిపాదికన అమలు చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మంతో పాటు మహబూబాబాద్ జిల్లాల్లోని.. 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుందని తెలిపారు. ఇక ఖమ్మంలోని ప్రతి ఇంచుకు ఇక ఢోకా లేదు.. దశాబ్దాలపాటు దగాపడ్డ రైతుకు ఇక చింత లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కాలమైనా.. కాకపోయినా.. పరవళ్లు తొక్కుతున్న ఈ గోదావరి జలాలతో.. ఖమ్మం రైతుల జీవితాల్లో సరికొత్త వెలుగులు రానున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ కలను సాకారం చేసి.. ఈ 'జలవిజయం'లో భాగస్వాములైన.. నీటిపారుదల అధికారులు, సిబ్బందికి అభినందనలు.. కష్టపడిన ప్రతిఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు.. జై తెలంగాణ.. జై సీతారామ ప్రాజెక్టు అంటూ కేటీఆర్ తన ట్వీట్‌ను ముగించారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు మరోసారి చుక్కెదురు

హైదరాబాద్,జూన్27తెలంగాణ ముచ్చట్లు : ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు మరోసారి చుక్కెదురైంది. నిందితులైన భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్ రావుల బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు కొట్టివేసింది. తమను రాజకీయ దురుద్దేశంతో అరెస్ట్ చేశారని, తమపై ఎలాంటి సాక్ష్యాలు లేవని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కేసులో అరెస్టయిన 90 రోజుల్లో ఛార్జిషీట్ వేయకపోతే డిఫాల్ట్ బెయిల్ ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు చెబుతున్నాయని కోర్టులో ప్రస్తావించారు. 90 రోజుల్లోనే తాము ఛార్జిషీట్‌వేశామని, వివరాలు సరిగా లేవని తిప్పి పంపడంతో తిరిగి మళ్లీ వేసినట్టు పోలీసుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. చివరగా పోలీసుల వాదనలతో ఏకీభవించిన నాంపల్లి కోర్టు నిందితుల బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. ఈ క్రమంలో ఫోన్ టాపింగ్ కేసులో మరొకసారి అరెస్ట్ అయిన నిందితులకు మరోసారి చుక్కెదురు అయింది. అడిషనల్ ఎస్పీ భుజంగరావు, తిరుపతన్న, ఏసీపీ ప్రణీత్ రావు బెయిల్ పిటీషన్ నాంపల్లి కోర్టు కొట్టి వేసింది. 90 రోజుల్లో చార్జిషీటు దాఖలు చేయనందున బెయిల్ కావాలని నిందితులు కోరారు. తాము బెయిల్ పిటిషన్ వేసినప్పుడు కోర్టులో ఛార్జిషీట్ లేదని నిందితుల తరఫు న్యాయవాది బెయిల్ పై వాదనల సమయంలో కోర్టుకు తెలిపారు. అరెస్టయిన 90 రోజుల్లో ఛార్జిషీట్ వేయకపోతే బెయిల్ ఇవ్వవచ్చునని వాదనలు వినిపించారు. బెయిల్ ఇవ్వవచ్చునని పలు తీర్పులు చెబుతున్నాయన్నారు. అయితే, తాము 90 రోజుల లోపే ఛార్జిషీట్ దాఖలు చేశామని పోలీసుల తరపు న్యాయవాదులు తెలిపారు. ఛార్జిషీట్‌ను కోర్టు తిప్పి పంపించిందని... ఇలా పంపినంత మాత్రాన ఛార్జిషీట్ వేయనట్లు కాదని పోలీసులు తెలిపారు. పోలీసుల వాదనతో ఏకీభవించిన కోర్టు బెయిల్ పిటిషన్లను కొట్టి వేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రధాన నిందితుడు తెలంగాణ ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా నుంచి రావాల్సి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దల ఆదేశాలపై ప్రతిపక్ష నేతలతో పాటు పలువురు ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేయించారనే అభియోగాలు ప్రభాకర్‌రావుపై నమోదు అయ్యాయి. ప్రభాకర్‌రావును ప్రశ్నిస్తేనే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ అంటోంది. ఈ లెక్కన.. ఆయన దేశంలో అడుగుపెట్టిన వెంటనే అరెస్ట్ అయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. ఇప్పటికే ప్రభాకర్‌రావు పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది.. ఆయన వీసా గడువు ముగిసిందని ఎప్పుడైనా ఇండియాక రావొచ్చని భావిస్తున్నారు. అనారోగ్య సమస్యల వల్ల చికిత్స కోసం వచ్చానని పోలీసులకు అందుబాటులో ఉంటానని జూన్26న భారత్? కు వస్తానని అడ్వకేట్ ద్వారా ప్రభాకర్ రావు కోర్టులో మెమో దాఖలు చేశారు. అయితే ఆయన రాలేదు. వీసా గడువు పొడిగించుకుని ఉండవచ్చని చెబుతున్నారు. మరో నిందితుడు శ్రవణ్ రావుకు కూడా కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. కేసుకు సంబంధించి ఎవిడెన్స్ మెటీరియల్ మొత్తాన్ని పోలీసు ఉన్నతాధికారులు కోర్టుకు సమర్పించారు. మూడు బాక్సులలో న్యాయస్థానంలో ఆధారాలు సమర్పించారు. ఇందులో హార్డ్ డిస్కులు, సిడీ, పెన్ డ్రైవ్‌లు ఉన్నాయి. ఈ మెటీరియల్ ఎవిడెన్స్‌లు లేని కారణంగా రెండు సార్లు చార్జిషీటును కోర్టు వెనక్కి పంపింది. ÷నైల్‌గా అన్నిటినీ జత పరుస్తూ పోలీసులు మూడోసారి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కాగా.. ఈ ఆధారాలను నిందితులకు తెలీకుండా రహస్యంగా ఉంచాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనధికారికంగా ప్రైవేటు వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేశారన్న ఆరోపణలు వచ్చాయి. బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ గెలిచిన రోజునే ఆధారాలన్నీ శ్రవణ్ రావు ధ్వంసం చేసినట్లుగా తెలియడంతో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అప్పట్నుంచి అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# పిసిసి చీఫ్ కోసం కాంగ్రెస్ కసరత్తు

**- ఎవిరిని నియమించినా కలిసి పనిచేస్తానని వెల్లడి- రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చానన్న తృప్తి-తన పదవీకాలం ముగిసిందన్న సిఎం రేవంత్ రెడ్డి-సోనియాతో మధుయాష్కీ,మహేశ్ కుమార్ గౌడ్‌ల భేటీ-పిసిసి కోసం పోటీ పడుతున్న పలువురు సినయర్ నేతలు**



న్యూఢిల్లీ,జూన్27 తెలంగాణ ముచ్చట్లు : టీపీసీసీ అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోందనే ప్రచారం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పీసీసీ అధ్యక్ష పదవీకాలం ముగిసిందని అన్నారు. పీసీసీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానని, అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎవర్ని నియమించినా వారితో కలిసి పనిచేయడమే తన బాధ్యత అని అన్నారు. తాను టీపీసీసీగా ఉన్న కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచామని ఆయన అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికలకు మించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఇక కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేయడం వల్లే బీజేపీకి లాభం జరిగిందని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందని అన్నారు. తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌కు గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం నెరవేరిందని అన్నారు. ముఖ్యమంత్రిగా నా రెండో కల నెరవేరింది. బీఆర్ఎస్‌ను లోక్‌సభభలో జీరో చేశాను. ఆ పార్టీని సున్నా చేయాలన్న కోరిక కూడా నెరవేరింది. తెలంగాణను పునర్నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యం. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరోవైపు తెలంగాణ పీసీసీ చీఫ్ ఎన్నికపై అధిష్టానం కసరత్తు పూర్తి చేసిందని తెలుస్తోంది. ముఖ్య నాయకులను అందుబాటులో ఉండాలని ఏఐసీసీ ఆదేశించింది. రాత్రి 8 గంటలకు ముఖ్య నాయకులతో సీఎం రేవంత్.. ఇంఛార్జి దీపా దాస్ మూన్షి సమావేశం అవుతారు. ఆ తర్వాత ప్రకటన ఉంటుంది. ఇప్పటికే ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. పార్లమెంట్ హాల్‌లో సోనియాగాంధీని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ కలిసి చర్చించారు. తమ పేర్లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ పార్టీని గెలిపించారు. ఆయనకు సీఎం పదవి వచ్చింది. ఇక పార్టీ బాధ్యతల నుంచి ఆయనను తప్పించి వేరే వారికి ఇస్తారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది.

# సినిమా న్యూస్



## స్పై థ్రిల్లర్ లో ఆషికా మెరుపులు!



2024 లో గ్రాండ్ సక్సెస్ తో ఎంట్రీ ఇచ్చింది కన్నడ బ్యూటీ ఆషీకా రంగనాథ్. అమ్మడికి ఏడాది ఆరంభం లోనే 'నా సామి రంగ' రూపంలో మంచి కమర్శియల్ సక్సెస్ దక్కిన సంగతి తెలిసిందే. అప్పటికే 'అమిగోస్' తో బ్యూటీ ఫుల్ గాళ్ల్ గా మంచి ఇమేజ్ సంపాదించుకున్న కన్నడ బ్యూటీకి రెండవ సినిమా విజయం మంచి బూస్టింగ్ లా కలిసొచ్చింది. దీంతో ఏకంగా మెగాస్టార్ చిరంజీవి సినిమాకే ప్రమోట్ అయింది. ఆయన హీరోగా నటిస్తోన్న 'విశ్వంభర'లో ఛాన్స్ అందుకుంది. 'సామిరంగ' విజయం చూసే చిరు కూడా అవకాశం కల్పించారు. చిరు-నాగ్ ల స్నేహం కూడా ఇక్కడ కన్నడ బ్యూటీకి కలిసొచ్చిన అంశం. ఇవిగాక శాండిల్ వుడ్ లోనూ కొన్ని సినిమాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అమ్మడు ఓ కోలీవుడ్ హిట్ సినిమా సీక్వెల్ లో భాగమైంది. కార్తీ సరసన సర్దార్ -2లో నాయికగా ఎంపిక చేసారు. ఇంతవరకూ అమ్మడికి స్పై యాక్షన్ థ్రిల్లర్ లో నటించే ఛాన్స్ రాలేదు. కమర్శియల్ చిత్రాల్లోనే నటిం చింది. తొలిసారి యాక్షన్ స్కోప్ ఉన్న చిత్రంలో ఛాన్స్ రావడంతో అమ్మడి ఆనందానికి అవధుల్లేవ్. నటిగా ఆమెలో కొత్త కొణాన్ని బయటకు తెచ్చే సినిమా అవుతుందని చెప్పొచ్చు. హీరోల సరసన రొమాంటిక్ పాత్రలకు పక్కా హీరోయిన్ అనే ఇమేజ్ ఆషీకా పై ఉంది. నేచురల్ పెర్ఫార్మర్ గానూ పేరుంది. కానీ యాక్షన్ చిత్రాలకు ఈ రెండు పనికిరావు. తానో యూనిక్ నటిగా నిరూపించుకోవాలి. ఛాన్స్ కళ్ల ముందుంది. మరి ఎంతవరకూ ఉపయోగించు కుంటుందో చూడాలి. ఈ చిత్రానికి పి.ఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. %-%సర్దార్%-% భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. తెలుగులో యావరేజ్ గా ఆడినా.. ఈసినిమాకి ప్రత్యేకమైన అభిమానులున్నారు. తమిళనాడు లో మాత్రం బాక్సాఫీస్ ని షేక్ చేసిన చిత్రంగా నిలిచింది. ఆ నమ్మకంతోనే సీక్వెల్ ని తెరపైకి తెచ్చారు.

## రేణు దేశాయ్ కీలక నిర్ణయం.. అవన్నీ డిలీట్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాజీ భార్య, సీనియర్ నటి రేణు దేశాయ్ ఈమధ్య సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న విషయం తెలిసిందే. సేవా కార్యక్రమాలతో పాటు తన పిల్లలకు సంబంధించిన పోస్టులు పెడుతుంటోంది. అప్పుడప్పుడు తన కామెంట్స్ లో ఎక్స్ ట్రాలు చేసిన వారికి గట్టి కౌంటర్లు ఇస్తుంటోంది. కానీ ఇటీవల రేణు పోస్టులకు కామెంట్స్ బాగా ఎక్కువయ్యాయి. ఆమె టార్చర్ పెట్టొద్దని కోరుతున్నా ఏదో ఒక విధంగా ఇబ్బంది పెడుతున్నారు. ఆ మధ్య అకిరా హీరో అవుతాడనుకున్నా... రేణు అడ్డుపడుతుందని కామెంట్లు పెట్టారు. దీంతో అకిరా ఇష్టమే తన ఇష్టమని చెప్పింది. పవన్ డిప్యూటీ అయ్యాక.. వదినా మీరు తొందరపడ్డారని కొందరు అన్నారు. అప్పుడు రేణు.. తాను వదిలేయలేదని, ఆయనే వదిలేసి మరో పెళ్లి చేసుకున్నారని కౌంటర్ ఇచ్చింది. ఆ తర్వాత రీసెంట్ గా పవన్, అన్నా లెజినోవాతో అకీరా, ఆద్య ఫోటో దిగిన విషయం తెలిసిందే. దీంతో ఆ పిక్ ను ఎడిట్ చేస్తూ ట్రోల్స్ చేశారు. దీంతో ఆద్య చాలా ఏడ్చిందని చెప్పింది రేణు దేశాయ్. తన కుమార్తె ఏడుపు తగలుతుందని కూడా తెలిపింది. మానసిక వేదనకు గురైందని పేర్కొంది. ఇంతలో రేణు కీలక నిర్ణయం తీసుకుంది. తన ట్విట్టర్, ఫేస్ బుక్ అకౌంట్స్ ను డిలీట్ చేస్తున్నట్లు అనౌన్స్ చేసింది. సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్ కు దూరం అవుతున్నట్లు తెలిపింది. తనపై చేస్తున్న ట్రోల్స్ వల్లే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది రేణు దేశాయ్. అయితే ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ మాత్రం డిలీట్ చేయడం లేదని తెలిపింది రేణు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి ఇన్ స్టాను యూజ్ చేస్తున్నట్లు చెప్పింది. పేద పిల్లలకు హెల్పింగ్, పెట్స్ కు ఫుడ్, వాటికి మెడికల్ కు సంబంధించిన ఎన్నో సేవా కార్యక్రమాల కోసం ఉపయోగిస్తానని చెప్పింది. అందుకే ఇన్ స్టాగ్రామ్ ను మాత్రం తొలగించలేనని ఎమోషనల్ పోస్ట్ పెట్టింది రేణు దేశాయ్. ఇక పవన్ తో విడాకుల తర్వాత రెండో పెళ్లి చేసుకునేందుకు నిర్ణయించుకుంది రేణు. ఆ తర్వాత మరేమైందో రద్దు చేసుకుంది. ఇటీవల సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చింది. రవితేజ టైగర్ నాగేశ్వరరావు సినిమాలో హేమలత లవణం పాత్ర పోషించింది. తన యాక్టింగ్ తో మంచి పేరు సంపాదించుకున్నా.. మూవీ మాత్రం క్లిక్ అవ్వలేదు. ఆతర్వాత ఇప్పటి వరకు మరో మూవీని అనౌన్స్ చేయలేదు. మరి మళ్లీ సినిమాల్లో నటిస్తుందో లేదో కూడా తెలియదు.

## మేడమ్ 'సార్' మేడమ్ అంతే.. బ్యూటిఫుల్ సంయుక్త!



గోల్డెన్ బ్యూటీ.. అదేనండీ హీరోయిన్ సంయుక్త మీనన్ గురించి అందరికీ తెలిసిందే. ఇప్పటి వరకు ఆమె తెలుగులో నటించిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద మంచి హిట్స్ అయ్యాయి. ప్రస్తుతం తెలుగు, తమిళ, మల యాళ భాషల్లో వరుస సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడుపుతోంది అమ్మడు. నాన్ స్టాప్ షూటింగ్స్ లో పాల్గొంటూ సినీ ప్రియులను తన చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల బాలీవుడ్ సినిమాలో నటించే ఛాన్స్ కూడా కొట్టేసింది. సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్ ను అస్సలు డిస్సపాయింట్ చేయదు సంయుక్త మీనన్. ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటోంది. కెరీర్ తో పాటు తన పర్సనల్ విషయాలు కూడా షేర్ చేస్తూ ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటోంది. క్రమంగా తన ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. క్రేజీ ఔట్ ఫిట్స్ లో మెరుస్తుంటోంది. శారీల్లో ఎక్కువగా అందాలు ఆరబోస్తుం టోంది సంయుక్త మీనన్. తాజాగా పింక్ కలర్ శారీలో సంయుక్త తళుక్కుమంది. ప్లెయిన్ కలర్ శారీ, స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకున్న బ్యూటీ.. ఓ షాపింగ్ మాల్ కు వెళ్లింది. అక్కడ కాఫీ తాగుతూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. సింపుల్ మేకప్ తో, హెయిర్ లీవ్ చేసి కుర్రాళ్లను ఫ్లాట్ చేస్తోంది. వయ్యారంగా కూర్చుని ఫిదా చేస్తోంది. ఓరగా చూస్తూ మాయ చేస్తోంది. ఆమె టాటూ స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తోంది. చెప్పాలంటే గులాబీ రంగు చీరలో సంయుక్త మీనన్ గార్జియస్ గా ఉంది. ప్రస్తుతం ఆమె పిక్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. అందాల దేవత అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. పింక్ రోజ్ అంటూ కొనియాడుతున్నారు. బ్యూటినెస్ కు సంయుక్త ఇమేజ్ అని పొగిడేస్తున్నారు. చీరలో సంయుక్త అందాల జాతర అని చెబుతున్నారు.

## కల్కి.. రాజమౌళి క్యారెక్టర్ క్లిక్కయ్యిందా లేదా?





దర్శకదీరుడు రాజమౌళి డైరెక్టర్ అవుతాడు అని మొదట వాళ్ళ ఇంట్లో వాళ్ళు ఎవరు కూడా అనుకోలేదు. ఆ విషయాన్ని చాలా ఇంటర్వ్యూలలో కూడా చెప్పారు. అయితే అతని లుక్స్ చూసి నటుడిగా పర్ఫెక్ట్ గా సెట్ అవుతాడు అని కొందరు కుటుంబ సభ్యులు సలహాలు ఇచ్చారట. ముఖ్యంగా హీరోగా చేస్తే బాగుంటుంది అని కూడా మరి కొందరు వారి ఆలోచన విధానాన్ని డైరెక్ట్ గా రాజమౌళికి చెప్పారట. కానీ రాజమౌళి మాత్రం అటువైపు వెళ్ళకుండా టెక్నీషియన్ గానే స్థిరపడాలని అడుగులు వేశాడు. ఇక మొదట ఎడిటింగ్ నేర్చుకుని ఆ తర్వాత సహాయక దర్శకుడిగా చేసి ఇప్పుడు స్టార్ డైరెక్టర్ గా అడుగులు వేస్తూ ఉన్నాడు. రాజమౌళి రేంజ్ ఇప్పుడు ఏ స్థాయిలో పెరిగిపోయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక అతను అప్పుడప్పుడు తన యాక్టింగ్ స్కిల్స్ తో కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాడు. మొట్టమొదటిసారి రాజమౌళి తను దర్శకత్వం వహించిన సై సినిమాలోనే వేణుమాధవ్ తో ఒక సీన్లో నటించాడు. ఇక ఆ తర్వాత ఈగ సినిమా ల్లో బైకు నడుపుతూ కనిపించాడు. రెయిన్ బో, మజ్ను అనే సినిమాలలో కూడా చిన్న పాత్రలు చేశాడు. బాహుబలి 1 లో కూడా సర్ ప్రైజ్ ఇచ్చిన విషయం తెలిసిందే.

అనంతరం చాలా ఆఫర్లు వచ్చినప్పటికీ కూడా రాజమౌళి అటువైపు పెద్దగా ఫోకస్ చేయలేదు. క్యారెక్టర్ నచ్చితే మాత్రం స్క్రీన్ పై కనిపించడానికి ఏమాత్రం సందేహించడం లేదు. ఇక రీసెంట్ గా క్రికెటర్ డేవిడ్ వార్నర్ తో కూడా ఒక కమర్షియల్ యాడ్ చేసిన విషయం తెలిసిందే. దానికి కూడా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు అతను బిగ్గెస్ట్ పాన్ ఇండియా మూవీ కల్కి సినిమాలో కూడా ఒక ప్రత్యేకమైన క్యామియో పాత్రలో కనిపించాడు. ఈ సినిమాలో గెస్ట్ పాత్రలు సినిమాకు మరింత బలాన్ని కలిగించాయి. అయితే దర్శకుడు నాగ్ అశ్విన్ మాత్రం రాజమౌళిని చాలా విభిన్నంగా ప్రజెంట్ చేశాడు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com